RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 23 శనివారం 30 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



**అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం**

**విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు**

**ఫ్లైఓవర్ల కింద, బస్‌స్టాప్‌ల వద్ద తలదాచుకున్న ప్రయాణికులు**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట, సికింద్రాబాద్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. కార్యాలయాల్లో విధులు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ఫ్లైఓవర్ల కింద, బస్‌స్టాప్‌ల వద్ద తలదాచుకున్నారు. - మిగతా 2 లో

# విద్యాశాఖపై తెలంగాణ ప్రభుత్వం సమీక్ష

- విద్యాశాఖపై తెలంగాణ ప్రభుత్వం ఆలస్యంగా మేల్కొంది
- సమీక్ష చేసిన ప్రభుత్వం అనంతరం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు
- విద్యా సంవత్సరం ప్రారంభమైన కొన్ని నెలల తర్వాత సమీక్ష చేపట్టడం గమనార్హం
- భారీ వర్షాల నేపథ్యంలో మరో నాలుగు రోజులు స్కూళ్లకు సెలవులు
- 'విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి
- విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి
- గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
- సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు



తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖపై సమీక్ష చేపట్టింది. విద్యా సంవత్సరం ప్రారంభమైన కొన్ని నెలల తర్వాత సమీక్ష చేపట్టడం గమనార్హం. ఈ సందర్భంగా విద్య శాఖ అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై మరచిపోయిన ప్రభుత్వం సాధారణ సమీక్షలో భాగంగా సమావేశం నిర్వహించింది.'విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి. విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి. ఒకే విభాగం పరిధిలోకి విద్యా శాఖ పరిధిలోని నిర్మాణాలు. గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు. ప్రతి - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు



**మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత**

**ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు**

**సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి**


**కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు.మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, - మిగతా 2 లో

## ఇస్రో, జపాన్ అంతరిక్ష సంస్థ సంయుక్తంగా

# 'చంద్రయాన్-5 ప్రాజెక్ట్'

- జపాన్ పర్యటనలో ప్రధాని మోదీ- ఇరుదేశాల ద్వైపాక్షిక, వ్యాపార సంబంధాల బలోపేతానికి కృషి
- అంతర్జాతీయ అంతరిక్ష సహకారానికి చిహ్నంగా ఇస్రో, జాక్సా కలిసి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పారు
- ఇది రెండు ఆసియా ప్రజాస్వామ్య దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది
- జపాన్ భాగస్వామ్యం వల్ల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన నైపుణ్యాలు ఉపయోగించుకునే అవకాశం లభిస్తుందన్నారు



భారతదేశం చేపట్టనున్న చంద్రయాన్-5 ప్రాజెక్టులో జపాన్ అంతరిక్ష సంస్థ జాక్సా భాగస్వామి అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష సహకారానికి చిహ్నంగా ఇస్రో, జాక్సా కలిసి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పారు. జపాన్ పర్యటన సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారు. ఇది రెండు ఆసియా ప్రజాస్వామ్య దేశాల (ఇండియా, జపాన్) మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది.జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సమావేశమైన మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, జపాన్ - మిగతా 2 లో


## రష్యాకు మద్దతు.. భారత్, చైనాకు అమెరికా సెనేటర్ హెచ్చరిక

- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్‌కు అమెరికా సెనేటర్ హెచ్చరిక
- పుతిన్‌కు మద్దతిస్తున్నందుకు భారత్ మూల్యం చెల్లిస్తోందన్న లిండ్సే గ్రాహం
- మీ వల్లే ఉక్రెయిన్‌లో అమాయకులు చనిపోతున్నారంటూ తీవ్ర విమర్శ
- చైనా, బ్రెజిల్‌కు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని హెచ్చరిక
- కీవ్‌లో 23 మంది మృతి చెందిన ఘటన తర్వాత గ్రాహం సంచలన వ్యాఖ్యలు


2 లో

## రామసేతుకు జాతీయ హోదా

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు
- రామసేతుకు జాతీయ హోదాపై సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్
- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు
- కేంద్ర సాంస్కృతిక శాఖ, పురావస్తు శాఖకు నోటీసులు
- తన విజ్ఞప్తిపై కేంద్రం నిర్ణయం తీసుకోవడం లేదని స్వామి ఆరోపణ
- గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించాలని పిటిషన్‌లో అభ్యర్థన
- నిర్ణీత సమయంలోగా దీనిపై తేల్చాలని కోర్టుకు విజ్ఞప్తి
- మే 13న తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు


2 లో

## రుషికొండ ప్యాలెస్ చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్


2 లో

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

**పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు**

**ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు**

**పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు**

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి

# లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

- ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన
- దేశానికి ఫ్రూట్ కేపిటల్, ఆక్వా హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ఉందన్న ముఖ్యమంత్రి
- ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు
- రూ. 200 కోట్లు దాటిన ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడి
- 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్న సీఎం
- 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కింద ముందుకు రావాలని యువతకు పిలుపు



ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి



- 'అర్థసమృద్ధి - 2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్ పాల్గొని ప్రసంగించారు
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి
- రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్
- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారతాయని వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## డబ్బు ఆడిస్తున్న ఇండో పాక్ క్రికెట్

'రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది తప్పకుండా క్రికెట్ క్రీడతో కలిసి కచ్చితంగా ప్రవహిస్తుంది. మరో పక్షం రోజుల్లో ఆసియా కప్ క్రికెట్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు అందరూ మరీ ముఖ్యంగా భారత్%-%పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లకు మోదీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు ద్వైపాక్షిక సంబంధాలు, బహుళ పాక్షిక ఈవెంట్స్ మధ్య ఒక విలక్షణ వ్యత్యాసాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. అంతేకాకుండా అవి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ఆతిథేయిగా భారత్‌ను ఎక్కువగా ఇష్టపడేట్టు కూడా చేస్తాయని ఆయన అన్నారు.మోదీ ప్రభుత్వం సూత్రబద్ధంగా 2012 నుంచి అనుసరిస్తున్న అలిఖిత మార్గదర్శక సూత్రాలకే అంటిపెట్టుకుని ఉన్నది: ఆనాటి నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో ఆడుతున్నవి మాత్రమే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రీడా సంబంధాలు సుదృఢమవ్వాలని సుదీర్ఘకాలంగా ఆకాంక్షిస్తున్న క్రికెట్ అభిమానిగా ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఎటువంటి ఆక్షేపణ లేకుండా స్వాగతిస్తున్నాను. ఈ విశాల ఉపఖండాన్ని క్రికెట్ ఏకం చేస్తున్నది. భిన్న వర్గాల ప్రజల మధ్య స్నేహ బంధాలను నిర్మిస్తోంది. ప్రజల మధ్య స్నేహసేతువులను నిర్మించేవి, నిర్మించగలిగేవి ఆటలే కదూ? క్రికెట్ అభిమానిగా నా మధుర జ్ఞాపకాలలో ముఖ్యమైనవి భారత్%-%పాకిస్థాన్ మ్యాచ్‌లే. కోట్లా స్టేడియంలో అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసుకోవడం, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో సచిన్ టెండూల్కర్ అనితర సాధ్యమైన బ్యాటింగ్ నుంచి షార్జాలో జావేద్ మియాందాద్ చివరి బంతి ఆరు పరుగులు దాకా, ఇండో%-%పాక్ క్రికెట్ వీక్షకులలో అంతిమ భావోద్వేగ ఆశా నిరాశలను ప్రస్ఫుటీకరిస్తుంది. ఆ ఉద్విగ్నతలలో కలహశీల గత, వర్తమాన చరిత్రలు బంధితమవుతాయి. ఒక ఇమ్రాన్ ఖాన్, ఒక సునీల్ గవాస్కర్ మధ్య, ఒక షోయబ్ అఖ్తర్, వీరేంద్ర సెహ్వాగ్ మధ్య పోటాపోటీ ఆట క్రికెట్ సౌందర్యాన్ని కళ్లకు గట్టిస్తుంది. ఆ ప్రామాణిక క్రీడా నైపుణ్య ప్రభావం ఆటస్థలం ఆవల కూడా అమితంగా ఉంటుంది.అయితే ఇప్పుడు ఆసియా కప్ క్రికెట్ రేకెత్తిస్తున్న భావోద్వేగాలు భిన్నమైనవి. కేవలం రెండు నెలల క్రితమే సంభావ్య అణుయుద్ధం అంచుల నుంచి వెనక్కి వెళ్లిన రెండు దేశాల క్రికెట్ టీమ్‌ల మధ్య జరగనున్న మ్యాచ్ ఇది. పహల్గాంలో సంభవించింది మాటల్లో చెప్పలేని రాక్షస చర్య. ఆసేతు హిమాచలం సకల భారతీయులను కలవరపెట్టిన దురాగతమది. అయినప్పటికీ పాకిస్థాన్ సైనిక రాజ్యం ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాము స్వయంగా ప్రోత్సహించిన ఉగ్రవాదం సృష్టించిన మహా బీభత్సానికి ఆ సైనిక రాజ్యం ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సుముఖత చూపలేదు. సామాన్య భారత పౌరులపై జరిగిన ఆ దాడిని 'తప్పుడు జెండా చర్య' (ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ %-% నిజమైన బాధ్యులను దాచిపెట్టి మరొక పార్టీ లేదా సంస్థపై నిందమోపే ఉద్దేశంతో నిర్వహించే రహస్య చర్య)గా అభివర్ణించేందుకు ఒక మొరటు ప్రయత్నం జరిగింది. ఉగ్రవాద సంస్థ లష్కర్ ప్రేరిత 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' క్రూరత్వాన్ని యథావిధిగా కప్పిపుచ్చారు. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ న్యాయబద్ధమైన ఆందోళనలను కనీస మాత్రంగానైనా అంగీకరించేందుకు కూడా తిరస్కరించడం జరిగింది. పహల్గాం ఘటనకు కొన్ని వారాల ముందు ద్విజాతి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా సమర్థించిన పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ భారత్ పట్ల విషం చిమ్మడాన్ని కొనసాగిస్తూ ఉండగానే ఆయనకు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు.ద్రోహ బుద్ధితో వ్యవహరించే పాక్ సైనిక%-%రాజ్యం కుట్రలు, కుతంత్రాలకు అంతర్జాతీయ క్రికెటర్లు ఎలా స్పందించాలి? 'వెయ్యి గాయాల'తో భారత్ రక్తమోడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజకీయ వ్యవస్థ అనాగరికత నుంచి స్ఫూర్తిదాయక క్రీడ క్రికెట్ విలక్షణత, స్వచ్ఛతను సంరక్షించడం సాధ్యమవుతుందా? సూత్రప్రాయంగా సాధ్యమే, వాస్తవంగా అయితే కానేకాదు. పహల్గాం దాడి తరువాత భారత ప్రజలకు సంఘీభావం, సహానుభూతి తెలుపుతూ పాకిస్థాన్ క్రికెట్ సమాజం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. చేయకపోగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆ ఉగ్రవాద దాడికి భారత సైన్యానిదే బాధ్యత అని ఆరోపించారు. ఇటువంటి నిందారోపణ చేసింది ఆయన ఒక్కరే కాదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ షాబాద్ షరీఫ్, ప్రభుత్వంలో మంత్రి కూడా అయిన మోహిసిన్ నఖ్వీ ఏమన్నారో చూడండి: 'పాకిస్థాన్ అణ్వాయుధ రాజ్యం. మాతో క్రికెట్ ఆడేందుకు తిరస్కరించే ధైర్యం భారత్‌కు లేదు. అలా తిరస్కరిస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో వారికి తెలుసు'.న్యూఢిల్లీ పట్ల పాకిస్థాన్ పాలనా వ్యవస్థలో ఎంత విరోధ భావం ఉన్నదో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ విద్వేష ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. సరే, మన దేశంలోనూ పాకిస్థాన్ పట్ల ఒంటికాలిపై లేచి ఆగ్రహోదగ్రులయ్యేవారు చాలా మంది ఉన్నారు. పాకిస్థాన్‌ను శాశ్వతంగా నిర్మూలించాలని వారు తరచు యుద్ధోన్మాద ప్రేలాపనలు పేలుతుంటారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వాఘాకు ఆవల, ఈవల మీడియా నిష్పాక్షికంగా వ్యవహరించ లేదు. భారతీయ మీడియా అయితే కొంచెం ఎక్కువ కలహశీలంగా వ్యవహరించింది కూడా. సంస్థాగతమైన ప్రవర్తనా నియమావళి పూర్తిగా కూలిపోయింది. న్యూస్ యాంకర్ల ప్రదర్శనాత్మక జాతీయవాదం ఇప్పుడు న్యూస్ టీవీ వ్యాకరణంలో అంతర్భాగమై పోయింది.ఇటువంటి పరిస్థితులలో ఇండో%-%పాక్ క్రికెట్ మ్యాచ్ ఇరు దేశాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందా? స్నేహాన్ని కుసుమింప చేస్తుందా? అలా జరిగేందుకు ఆస్కారం లేదు. రాజకీయ, మీడియా వర్గాల సంకుచిత వైఖరులు అటువంటి శుభస్కర పరిస్థితులను అనుమతించవు. 2004లో నేను పాకిస్థాన్‌లో పర్యటించాను. ఒక టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను భారత్ ప్రప్రథమంగా ఓడించిన సందర్భమది. అయినా భారతీయ క్రికెటర్ల పట్ల పాకిస్థానీయులు ఎనలేని సుహృద్భావాన్ని చూపారు. అపూర్వ గౌరవ మర్యాదలు చేశారు. ప్రజల స్థాయిలో వర్ధిల్లే సంబంధాలు ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయో పాకిస్థానీయుల నడవడి స్పష్టం చేసింది. భారత్%-% పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడతాయనే ఆశాభావం మిణుకుమన్నది. లాహోర్‌లో ఒక సాయంత్రం నన్ను క్రికెట్ అభిమానులు చుట్టు ముట్టారు. 'బాలాజీ ధీరే చలో' అని గానం చేశారు. అది భారతీయ ఫాస్ట్ బౌలర్ లక్ష్మీపతి బాలాజీ గురించిన ప్రస్తావన. అనుక్షణం మందహాసం చేస్తుండే బాలాజీ మోము పాకిస్థానీయుల హృదయాలను గెలుచుకున్నది. అలాగే 1999లో చెన్నైలో ఇండో%-%పాక్ మ్యాచ్‌లో కొద్ది తేడాతో భారత్ ఓడిపోయింది. అయినప్పటికీ స్టేడియంలో ఉన్న భారతీయ క్రికెట్ అభిమానులు పాకిస్థానీ క్రీడాకారులకు జేజేలు పలికారు. వారిని మనసారా అభినందించారు. ఒక అవిటి బాలుడు పాకిస్థాన్ క్రికెటర్ ఒకరి ఆట తీరును అభినయించి చూపడం అందరినీ ఆకట్టుకున్నది. ఆ అవిస్మరణీయ క్షణాలలో కూడా ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలు తప్పక నెలకొంటాయనే ఆశాభావం జనించింది.

## రామసేతుకు జాతీయ హోదా

**మొదటిపేజీ తరువాయి** - రామసేతువును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సుప్రీంకోర్టు కీలక ముందడుగు వేసింది. ఈ అంశంపై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట సమయంలోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ స్వామి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) డైరెక్టర్, ఏఎస్ఐ తమిళనాడు ప్రాంతీయ డైరెక్టర్ ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా దత్తా మఖిజా, న్యాయవాది సత్య సబర్వాల్ వాదనలు వినిపించారు.రామసేతువును జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించే విషయంలో తన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రామసేతువుకు సంబంధించిన మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.ం

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



**మొదటిపేజీ తరువాయి** - **ప్రాజెక్టులకు జలకళ**

తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జోరువానలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టుకు ప్రస్తుతం 4,30,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా, 39 ప్రధాన గేట్ల ద్వారా 5,04,455 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 38 గేట్లు తెరిచి 6,79,019 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** - అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు.ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు**

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు.అలాగే ఆహారం, పానీయాల రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఆహార శుద్ధి సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు**

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది.

ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు. పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు జరిగాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమా ణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాం జనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు,ారిశ్రామిక ప్రతినిధులు, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.

## రుషికొండ ప్యాలెస్ చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్



**మొదటిపేజీ తరువాయి** - జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు.పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**మొదటిపేజీ తరువాయి** - విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి - 2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఇస్రో, జపాన్ అంతరిక్ష సంస్థ సంయుక్తంగా 'చంద్రయాన్-5 ప్రాజెక్ట్'

**మొదటిపేజీ తరువాయి** - మధ్య బలమైన, స్నేహపూర్వక సంబంధాలను, విస్తృత శ్రేణి రంగాల్లో సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తాము నిబద్ధతతో ఉన్నామని నొక్కి చెప్పారు. మానవ వనరుల అభివృద్ధి సహా ద్వైపాక్షిక, సాంస్కృతిక సంబంధాలను మరింత పెంపొందించడంపై తాము అభిప్రాయాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇరుదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని విస్తరించడం, ఆరోగ్యం, చలనశీలత, కృత్రిమ మేధ, సైన్స్ అండ్ టెక్నాలజీలో భాగస్వామ్యాలను పెంచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మోదీ తెలిపారు.

**చంద్రయాన్-5 అంటే ఏమిటి**

ఇస్రో చేపట్టనున్న చంద్రయాన్-5లో జపాన్ భాగస్వామి కావడం వల్ల హై-టెక్నాలజీ రంగాల్లో, అంతరిక్ష పరిశోధనలో ఇరుదేశాలు ఉమ్మడిగా పురోగతి సాధించడానికి వీలవుతుంది. ముఖ్యంగా జపాన్ భాగస్వామ్యం వల్ల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన నైపుణ్యాలు ఉపయోగించుకునే అవకాశం లభిస్తుంది. ఇది శాంతియుత, శాస్త్రీయ ప్రయోజనాల కోసం అంతరిక్షాన్ని అన్వేషించాలనే ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది.భారత్ చేపట్టిన చంద్రయాన్ ప్రాజెక్టులు అన్నీ విజయవంతం అయ్యాయి. చంద్రయాన్-4 లైన్‌లో ఉంది. చంద్రుని నుంచి రాళ్లు, మట్టి నమూనాలు తీసుకొచ్చేందుకు దీన్ని అభివృద్ధి చేస్తున్నారు. దీని తర్వాతనే చంద్రయాన్ -5 చేపడతారు. ఇది కనుక విజయవంతం అయితే చంద్రుని ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహన మరింత పెరుగుతుందని పరిశోధకులు భావిస్తున్నారు.అందుకే చంద్రయాన్ -5 మిషన్ కోసం భారత్ తయారీ ల్యాండర్?, జపాన్ నిర్మిత రోవర్ వాడనున్నారు. ఇది ఇప్ప?టి వరకు చంద్రుని ఉపరితలంపై మోహరించిన అత్యంత బరువైన రోవర్?గా ఉండనుంది. ఈ చంద్రయాన్-5ను జపాన్ నుంచి ప్రయోగించనున్నారు. ఈ ఉమ్మడి మిషన్ ప్రాంతీయ స్థిరత్వం, ప్రపంచ ఆవిష్కరణలకు దోహదపడే లక్ష్యంతో ఇండియా, జపాన్?లు చేపడుతున్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రయాన్?-6, చంద్రయాన్?-7, చంద్రయాన్-8 కోసం ముందస్తు ప్రణాళికలను రూపొందిస్తోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో మోదీ ప్రసంగించారు. మేకిన్ ఇండియా కోసం రావాలని, ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని జపాన్ వ్యాపారవేత్తలకు మోదీ పిలుపునిచ్చారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకు జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందన్నారు. జపాన్ సంస్థలు ఇండియాలో 40 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు."80 శాతం కంపెనీలు ఇండియాలో తమ సంస్థలను విస్తరించాలని కోరుకుంటున్నాయి. 75% కంపెనీలు ఇప్పటికే లాభాల్లో ఉన్నాయి. భారత్ మూలధనం ఎన్నో రెట్లు పెరుగుతోంది. ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా గత 11 ఏళ్లలో భారత్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాజకీయ, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వచ్చాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది.

త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని ఇషిబా మధ్య ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చ జరగనుంది. దీని తర్వాత మోదీ జపాన్ నుంచి నేరుగా చైనా వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1వ వరకు తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే మొదటిసారి.

## రష్యాకు మద్దతు.. భారత్, చైనాకు అమెరికా సెనేటర్ హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి** -

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన సీనియర్ సెనేటర్ లిండ్సే గ్రాహం మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దేశాల చర్యల వల్లే ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రాంగం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని, ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.గురువారం ఉక్రెయిన్‌లోని కీవ్ నగరంపై రష్యా జరిపిన భీకర దాడిలో 23 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే లిండ్సే గ్రాహం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధానికి ఊతమిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ కొనుగోళ్ల వల్లే పిల్లలతో సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుంది" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పుతిన్‌కు మద్దతివ్వడం వల్లే భారత్ ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న ఇతర దేశాలు కూడా ఇలాంటి పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.లిండ్సే గ్రాహం చాలాకాలంగా రష్యా చమురు ఆదాయంపై విమర్శలు చేస్తున్నారు. "చమురు, గ్యాస్ ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దాని వినియోగదారులను దెబ్బతీయడమే మా ప్రధాన లక్ష్యం" అని ఆయన గతంలో ఎన్‌బీసీకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి వస్తున్న ఆదాయంతోనే రష్యా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు



**మొదటిపేజీ తరువాయి** - పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

## విద్యాశాఖపై తెలంగాణ ప్రభుత్వం సమీక్ష

**మొదటిపేజీ తరువాయి** - విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యం' అని విద్యా శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఆదేశించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదన్నారు. ఇవన్నీ ఒకే విభాగం కింద.. విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని చెప్పారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని సూచించారు.తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.ప్రతి పాఠశాలలో క్రీడలకు

ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు.సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం చెప్పారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 30 - 08 - 2025

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు





**బైంసా:ఆగష్టు 29:తెలంగాణ సేన న్యూస్ :** శుక్రవారం ఆమె ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి బైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.అనంతరం బైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భనలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్ అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు సవాల్

**గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్**





**వేములవాడ,ఆగష్టు 29 (తెలంగాణ సేన) :** భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడలోని ములవాగు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని వేడుకున్నారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, కడెం వంటి ప్రాజెక్టులు వరదలకు సైతం చెక్కుచెదరలేదని, కానీ లక్ష కోట్ల రూపాయలతో నిర్మించామని గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయిందని విమర్శించారు. వరదల్లో చిక్కుకున్న వారికి సహాయం చేయకుండా కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని, గత పదేళ్లు మంత్రిగా పనిచేసి కనీసం బ్రిడ్జిలు కూడా కట్టలేకపోయారని ధ్వజమెత్తారు."నా చర్మం వలిచి సిరిసిల్ల ప్రజలకు చెప్పులు కుట్టిస్తానని పెద్ద మాటలు మాట్లాడిన కేటీఆర్ బ్రిడ్జిలు కూడా నిర్మించలేకపోయారు. నిన్నటి వరదలకు మీ అసమర్థతే కారణం కాదా?"అని ప్రశ్నించారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమని శ్రీనివాస్ తెలిపారు. "గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా కేసీఆర్, కేటీఆర్ కోర్టుకు వెళ్లి కాళేశ్వరం విచారణపై స్టే ఇవ్వాలని అడిగారు. మీరు తప్పు చేయనప్పుడు మీకు ఎందుకు భయం? దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరంపై చర్చలో పాల్గొనాలి" అని సవాల్ విసిరారు. పిసి ఘోష్ కమిషన్ విచారణను కూడా వారు తప్పుబడుతున్నారని, కేసీఆర్ హరీష్ రావు లను పిసి ఘోష్ కమిషన్ ఒక్కొక్కరిగా విచారించిందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని స్కాములే చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో "గొర్లు, బర్లు, చాపలు వేటినీ వదలకుండా" స్కాంలు చేశారని మండిపడ్డారు.

# ఇళ్ల స్థలాల కోసం నిర్మల్ కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల నిరసన

## కలెక్టరేట్ ముట్టడి చేసిన టియుడబ్ల్యూజే ( ఐ జేయు)



**నిర్మల్: ఆగష్టు 29:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో, అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు, రైల్వే పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాల ఆవేదన నిరసనకారులు, సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తున్నప్పటికీ, తమకు సొంత ఇల్లు లేకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇతర జిల్లాల్లో జర్నలిస్టులకు ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించారని, అదే తరహాలో నిర్మల్ జిల్లాలో కూడా అన్ని మండల కేంద్రాలతో పాటు నిర్మల్ పట్టణంలో ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇళ్ల స్థలాలకు మాత్రమే పరిమితం కాలేదు. వారికి సరైన గుర్తింపు కార్డులు, రైల్వే పాసులు, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల నిత్యం ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది జర్నలిస్టులు తక్కువ జీతాలతో పనిచేస్తున్నందువల్ల, తమ కుటుంబాల కనీస అవసరాలను తీర్చడానికే కష్టపడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపకపోవడం వారిని మరింత నిరాశకు గురిచేసింది. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని, వారి శ్రమను గుర్తించి గౌరవించాలని ఈ నిరసనకారులు డిమాండ్ చేశారు.

**కలెక్టర్ స్పందనపై ఆశలు**

తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పరిపాలనా అధికారికి అందజేసిన అనంతరం, వారు ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, ఈ నెల 29న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమం జర్నలిస్టుల నివాస సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరోసారి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి సట్ల హనుమాన్లు, జల్దా మనోజ్, చావణ్ ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు డిఎస్ మధు , రాహుల్, విజయ్ కుమార్, సవీణ్, చంద్ర మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ. వరప్రసాద్, రమణ, లింగేశ్వర్, నవీన్,దిగంబర్, శివకుమార్, నరేష్ గౌడ్, సట్ల శంకర్, జి అశోక్, కే రమేష్, కే రాజు, ఈ సంకేత్ వర్ధన్, కైసర్ సాజిద్, కౌసర్ జానీ, సిహెచ్ రవి, ఆడెపు శ్రీనివాస్, వడ్లకొండ నరేష్,జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఉగ్రరూపం దాల్చిన బాసర గోదావరి..

## బాసరలో సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

## శాంతించమ్మ అంటూ గోదారమ్మకు ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు




**తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర) ఆగస్టు 29 :** నిర్మల్ జిల్లా :- బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి. రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు ఎగువన ఎడతెరిపిలేని వర్షాలకు బాసర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుంది. ఇప్పటికే మొదటి ఘాట్ వద్ద ఉన్న పిండ ప్రధాన షెడ్డు వరదలతో మునిగిపోయింది. బాసర చరిత్రలో మొదటి సారి 1983లో వచ్చిన భారీ నుంచి అతి భారీ వర్షాల, వరదల కారణంగా గోదావరి ఘాట్లు మునిగినట్లు చరిత్ర కారు చెబుతుండగా అదే పరిస్థితి మళ్ళీ కనిపిస్తుందని అంటున్నారు.. గోదావరి ఇప్పటికే బ్యాక్ వాటర్ కారణంగా బాసరలో పలు కాలనీలు మునిగిపోయాయి. గత అర్థ రాత్రి లోతట్టు ప్రాంతమైన హరిహర కాటేజ్‌లో వరదలో చిక్కుకున్న పది మందిని సంబంధిత అధికారులు గ్రామస్తులు బయటకు తీసుకువచ్చారు. ప్రస్తుతం గోదావరి వరద ప్రవాహం ప్రధాన ఘాట్ మునగడానికి ఒక మెట్టు మాత్రమే మిగిలి ఉంది. దీంతో బాసర, చుట్టూ ప్రక్కల ప్రజలు గోదావరి వరదను చూడటానికి తరలివస్తున్నారు.

**శాంతించమ్మ గోదారమ్మ అంటూ ప్రత్యేక పూజలు**

బాసరలో గోదావరి నది ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఆలయ అర్చకులు వైదిక బృందం ఆధ్వర్యంలో శుక్రవారం శాంతించమ్మా..! గోదారమ్మ అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి గోదావరి నది వరకు మేళతాళాల మధ్య చేరుకొని గోదావరి నదీమ తల్లికి పట్టుచీర, వాయినం, నైవేద్యాన్ని సమర్పించారు. గోదావరి నది శాంతించి దేశం, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించవద్దని వేడుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తోంది. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటికే కామారెడ్డి, నిజామాబాద్ మెదక్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. గత రెండు రోజుల వరదలలో చిక్కుకొని పది మంది మృతి చెందిన విషయం విధితమే.

**బాసరలో ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్ పై ఎస్పీ . పర్యటన**

బాసరలో గోదావరి నది ఉధృతి పెరగడంతో తీర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గోదావరి



నీరు ఎగసిపడడంతో పలు లాడ్జీలు, వ్యాపార సంస్థలు జలమయం కాగా, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల స్వయంగా ట్రాక్టర్‌పై ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ముంపు పరిస్థితులను సమీక్షించి, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను చేపట్టారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, అధికార యంత్రాంగం అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ఎస్పీ భరోసా ఇచ్చారు. రక్షణ చర్యల్లో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు భాగస్వామ్యమై సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయని వెల్లడించారు. గోదావరి ఉధృతి ఇంకా కొనసాగుతుండటంతో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల సూచించారు.

**వరదతో నిట మునిగిన పంటలు**

బాసరలో కురిసిన భారీ వర్షానికి గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో కురిసిన భారీ వర్షానికి పంట పొలాలు నీట మునిగాయి,నివాస గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి.జిల్లా ఎస్పీ జానకి షర్మిల పర్యటించి గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత పోలీస్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల . ఏఎస్పీ అవినీష్ కుమార్. సిఐ మల్లేష్. బాసర ఎస్సై బి శ్రీనివాస్. సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ ని రాష్ట్ర బిజెపి కౌన్సిలింగ్ నెంబర్ పోతుగంటి.సతీశ్వర్ రావు కలిసి మండల కేంద్రంలో పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి నష్టపరిహారం అందించేందుకు జిల్లా కలెక్టర్ ను ఇక్కడ సందర్శించాలని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు.

**10 మందిని రక్షించిన పోలీసులు రెవెన్యూ సిబ్బంది**

బాసరలో హరిహర కాటేజీ లో చిక్కుకున్న నలుగురు వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన బాసర గంగపుత్ర సంఘం సభ్యులు ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం సభ్యులను అభినందించిన గ్రామ ప్రజలు మరియు బాసర ఎస్సై శ్రీనివాస్. తాసిల్దార్ పవన్ చంద్ర గంగ పుత్రులు తెప్ప మీద తీసుకుని వచ్చిన సభ్యులు గంగాధర్, దప్పు సాయి, జి కే గంగాధర్, వీరితో పాటు పండరి, మోనాజీ, సతీష్ తదితరులు ఉన్నారు.

# మట్టి గణపతి మహా గణపతి ఉప్పల కృష్ణమూర్తి



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాసవి నగర్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల కృష్ణమూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి ఇంటి పక్కన ఏర్పాటు చేసిన మట్టి గణపతి మండపంలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు శుక్రవారం గణపతి మండపంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల కృష్ణమూర్తి మాట్లాడుతూ అందరికి వినాయక నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు,మా కుటుంబ సభ్యుల కోరిక మేరకు మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కాలనీ వాసులు ప్రతి రోజు పూజల్లో పాల్గొని భక్తి శ్రద్దలతో స్వామివారిని పూజించటం జరుగుతుందని, ఆదిదేవుడు గణపతి అనుగ్రహం అందరిపై ఉంటుందని,ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని అందులో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు,గణపతి పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# భోసి శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి దర్శనానికి భారీ భక్తుల తాకిడి




**తానూర్,ఆగస్టు 29:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వరసిద్ది కర్ర వినాయకుడి దర్శనానికి భక్తుల భారీ తాకిడి చోటుచేసుకుంది,శుక్రవారం రోజున వివిధ ప్రాంతాల నుండి, ముఖ్యంగా నిర్మల్, నిజామాబాద్ జిల్లాలు మరియు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయంలో బారులు తీరి ప్రత్యేక పూజలు చేసి,వినాయకుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు,ఈ సందర్భంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకార్యం కోసం నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు మహాప్రసాదాన్ని అందిస్తున్నారు,భక్తులు అధిక సంఖ్యతో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

# రాజన్న ఆలయ ఈవోగా రమాదేవి నియామకం



**వేములవాడ,ఆగష్టు 29 (తెలంగాణ సేన) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఈ.ఓ గా ఎల్.రమాదేవిని నియమిస్తూ గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం భద్రాచలం రామాలయం ఈ.వోగా పని చేస్తున్న రమాదేవి 2022 జనవరి 17 నుండి కొద్దిరోజుల పాటు వేములవాడ ఆలయ ఈ.వోగా పని చేసి పాలనలో తనదైన ముద్ర వేసింది. ఈ క్రమంలో మరోసారి తిరిగి రాజన్న ఆలయ ఈ.వోగా వస్తుండటంతో రాజన్న భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలో పాలన సక్రమంగా సాగడమే కాకుండా త్వరలో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులు సైతం శరవేగంగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో మండల పర్యటన






**వేములవాడ రూరల్,ఆగష్టు 29 (తెలంగాణ సేన) :** గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల నేపథ్యంలో రూరల్ మండలంలోని మల్లారం గ్రామం వద్ద కలువర్టు పైనుండి ప్రవహిస్తున్న నీటిని మరియు మూలవాగు పై నిర్మించిన పలు చెక్ డ్యాం లను వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాలలో మరియు ఇండ్ల వద్దనున్న కరెంటు పోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని వినాయక మండపాల వద్ద విద్యుత్ తీగల నుండి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య,పల్లికొండ నారాయణ, గుంటి వంశీకృష్ణ,కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్,మందా రాజేందర్, బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి,ఆది జలంధర్,సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్,దాన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద రెండవరోజు అన్నప్రసాదం




**వేములవాడ,ఆగష్టు 29 (తెలంగాణ సేన) :** గణేష్ నవరాత్రుల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో నెలకొల్పిన వినాయక మండపం వద్ద రెండవరోజు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ ప్రజలం దరికి విఘ్నాలు తొలగి అందరూ సంతోషంగా ఉండాలనీ ఆ వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందనీ వినాయక నిమజ్జనం దాకా కొనసాగుతుందని తెలిపారు.ప్రతి రోజు అన్నప్రసాదం కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్నా సీనియర్ నాయకులు నరాల దేవేందర్,యాదగిరి ప్రసాద్ రావు,వెంగళ శ్రీకాంత్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి మల్లేశం,మంతెన సందీప్,దుర్శెట్టి ప్రేమ్ చారీ,మహేందర్ యాదవ్, తిరుపతి, ప్రమోద్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకి పనిముట్లు బహూకరణ




**వేములవాడ,ఆగష్టు 29 (తెలంగాణ సేన) :** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వేషాల అంజయ్య శుక్రవారం వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో వివిధ తోట పనుల నిమిత్తం ఒక గడ్డపార, రెండు తట్టలు మరియు రెండు చెక్క పారలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రాజారత్నం,ఫిజికల్ డైరెక్టర్ హమీద్,మల్లేశం,కోటేశ్వర్,సతీష్, చంద్రమౌళి తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రక్రియ రీషెడ్యూల్ చేయండి.. ఎలక్షన్ కమిషన్‌కు బీఆర్ఎస్ వినతి

### ఓటర్ల ప్రక్రియ రీషెడ్యూల్ చేయండి.. ఎలక్షన్ కమిషన్‌కు బీఆర్ఎస్ వినతి
### వరద విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేదాకా వాయిదాకు విజ్ఞప్తి
### ఓటరు లిస్ట్‌లో అక్రమాలకు అవకాశం
### నాయకులు అప్రమత్తంగా ఉండాలి
### ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు, లీగల్‌సెల్‌ఇన్‌చార్జి భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు వెల్లడి

భారీ వర్షాలు, వరదల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల సంఘం కరుణ, బాధ్యతతో వ్యవహరించాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్ విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల సంఘం కరుణ, బాధ్యతతో వ్యవహరించాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్ విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో ఏర్పడ్డ విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను రీషెడ్యూల్ చేయాలని కోరారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు గ్రామ పంచాయతీ ఓటరు జాబితాను సిద్ధం చేసే షెడ్యూల్‌ను వాయిదా వేయాలని, జిల్లా అధికారులతో సంపూర్ణ సమీక్ష తర్వాత కొత్త షెడ్యూల్ ప్రకటించాలని, ఓటర్లు, అధికారులు ఇబ్బందులు పడకుండా, పారదర్శకంగా, ప్రజలు పాలుపంచుకునేలా, మానవీయ దృష్టితో ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నేతలు మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్ కుమార్, పార్టీ లీగల్‌సెల్ నాయకులు వేణుగోపాల్, లలితారెడ్డి తదితరులు గురువారం హైదరాబాద్‌లో ఎలక్షన్ కమిషన్ సంయుక్త కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేశారు.

**కష్ట సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు**

భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయని, పంటలు, పశు సంపదకు తీవ్ర నష్టం వాటిల్లిందని బీఆర్ఎస్ నాయకులు వాపోయారు. అనేక ప్రాంతాల్లో రోడ్లు ముంపునకు గురై, కొట్టుకుపోయి రాకపోకలు స్తంభించాయని చెప్పారు. ఇలాంటి కష్ట సమయంలో ప్రజలను ఓటరు జాబితా ధ్రువీకరణకు రావాలని అడగడం అమానవీయమని పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోడానికి పోరాడుతున్న వేళ, పరిపాలన మొత్తం రక్షణ చర్యల్లో నిమగ్నమైన సమయంలో ఎన్నికల జాబితా తయారీ సాధ్యం కాదని, రక్షణ చర్యలతో పాటు ఎన్నికలు సాగలేవని స్పష్టంచేశారు.



**ఓటరు లిస్ట్‌లో అక్రమాలకు అవకాశం: కేటీఆర్**

ఓటరు జాబితాల తయారీలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉన్నదని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. సర్కారు కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎలాగైనా స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు అధికార కాంగ్రెస్ కుతంత్రాలకు తెరలేపే అవకాశం ఉన్నదని చెప్పారు. ఓటరు జాబితాలో పేర్లు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకొనేందుకు తక్కువ గడువు ఇవ్వడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. ఈ మేరకు గురువారం పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇన్‌చార్జి సోమ భరత్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఎలక్షన్ కమిషన్ సిద్ధం చేసిన ముసాయిదా ఓటరు జాబితాను గ్రామస్థాయిలోనే పరిశీలించాలని, అభ్యంతరాలుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జాబితాలో అవకతవకలు జరిగితే పార్టీ కమిటీ దృష్టికి తేవాలని చెప్పారు. ఈ నెల 29న జిల్లాస్థాయిలో, 30న మండలస్థాయిలో ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించనున్న సమావేశాలకు బీఆర్ఎస్ జిల్లాస్థాయి నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఆ తర్వాత అధికారుల నుంచి ముసాయిదా జాబితాను తీసుకొని గ్రామస్థాయి నాయకులకు పంపించాలని చెప్పారు. ఓట్లున్నాయో? లేదో? క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, గల్లంతైనట్టు గుర్తిస్తే ఈ నెల 31లోగా ఎంపీడీవో కార్యాలయాల్లో అభ్యంతరాలను అధికారికంగా నమోదు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలు, ఎత్తుగడలను ఎప్పటికప్పుడు మీడియా వేదికగా ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అర్హులందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులదేనని తేల్చిచెప్పారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా అపార నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున శ్రేణులు అనుక్షణం జాగ్రత్తగా ఉండాలని పునరుద్ఘాటించారు.

**ఈ సమయంలో ఆఫీసులకు తిరగాలా?**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఈ నెల 28న ఓటర్ల జాబితా ముసాయిదాను, వచ్చేనెల 2న తుది ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు షెడ్యూల్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఈ నెల 29న రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాలవారీగా సమావేశాలు, 30న మండలస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, 28 నుంచి 30 వరకు ముసాయిదాపై అభ్యంతరాల స్వీకరణ, 31న అభ్యంతరాలను పరిష్కరించాలని నిర్ణయించారు. టర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల కమిషన్ ఐదు రోజుల షెడ్యూల్ ప్రకటించగా, ఈ రోజుల్లో వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు తమను, తమ ఆస్తులను కాపాడుకోవాలా? లేక ఓటర్ల జాబితా కోసం పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగలా? అని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే బీసీలను కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, కమిషన్లు, బిల్లులు, ఆర్డినెన్సులతో మోసం చేసిందని విమర్శించారు. ఓటరు జాబితా ధ్రువీకరణను కూడా అల్లకల్లోలంగా చేయడం ప్రజాస్వామ్యంపై ఈ ప్రభుత్వానికున్న నిబద్ధతను మరింత బట్టబయలు చేస్తున్నదని పేర్కొన్నారు

## ఉగ్రవాది సిరాజ్‌తో సంబంధాలు.. ఐసిస్ ఉగ్రకుట్ర కేసులో మరొకరి అరెస్ట్..!



ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో కలకలం రేపిన ఐసిస్ ఉగ్రకుట్ర కేసులో మరొకరిని ఎన్ఐఏఅధికారులు అరెస్ట్ చేశారు. ఉగ్రవాది సిరాజ్‌తో సంబంధం ఉన్న బిహార్‌కు చెందిన ఆరిఫ్ అలియాస్ తాలిబ్‌ను కస్టడీకి తీసుకున్నారు. %చీ×ూ% : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో కలకలం రేపిన ఐసిస్ ఉగ్రకుట్ర కేసులో మరొకరిని ఎన్ఐఏఅధికారులు అరెస్ట్ చేశారు. ఉగ్రవాది సిరాజ్‌తో సంబంధం ఉన్న బిహార్‌కు చెందిన ఆరిఫ్ అలియాస్ తాలిబ్‌ను కస్టడీకి తీసుకున్నారు. ఢిల్లీలోని విమానాశ్రయంలో అతడిని అదుపులోకి తీసుకున్నామని ఎన్ఐఏ అధికారులు చెప్పారు. పారిపోయేందుకు యత్నించగా చాకచక్యంగా అతడిని పట్టుకున్నారు. సిరాజ్ వద్ద, తాలిబ్ వద్ద పేలుడు పదార్థాల తయారీకి ఉపయోగించే సామగ్రి ఉన్నట్టు తెలిపారు. అక్రమంగా ఆయుధాల సరఫరాకు తాలిబ్ ప్రయత్నించాడని చెప్పారు. అతడిని విశాఖపట్టణంలోని కోర్టులో హాజరు పరుస్తామని ఎన్ఐఏ బృందం వెల్లడించింది

## టీడీపీ నాయకుల దౌర్జన్యం.. డాక్టర్, వైద్య సిబ్బందిపై దాడి.. విధుల బహిష్కరణ



ఏపీలో టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. ఆసుపత్రిలో బాధితుడిపై దాడికి పాల్పడ్డ టీడీపీ నాయకులను అడ్డుకోవడంతో డాక్టర్ , వైద్య సిబ్బంది పై వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఙఞా శ్రీమ్మీఏవతీం టీడీపీ నాయకుల దౌర్జన్యం.. డాక్టర్, వైద్య సిబ్బందిపై దాడి.. విధుల బహిష్కరణఅమరావతి : ఏపీలో టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. ఆసుపత్రిలో బాధితుడిపై దాడికి పాల్పడ్డ టీడీపీ నాయకులను అడ్డుకోవడంతో డాక్టం, వైద్య సిబ్బంది పై వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుటాగుళ్ల బెల్టు షాపు వద్ద గొడవ జరగగా గాయపడ్డ వ్యక్తిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు

## ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలివైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహరాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో భారీ వర్షాల ప్రభావిత జిల్లాల వైద్యశాఖ అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. వర్షాలు అధికంగా కురుస్తున్న మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేటతో పాటు ఇతర జిల్లాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. వచ్చే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఫార్మాసిస్ట్‌లు, ఆసుపత్రి సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ, డిజాస్టర్ మెనేజ్‌మెంట్ అధికారులతో సమన్వయం చేసుకుని అధిక వర్ష ప్రభావిత ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు

## 200 మంది విద్యార్థినులకు విషజ్వరాలు వనపర్తి జిల్లా



కొత్తకోట బాలికల గురుకుల పాఠశాలలో 200 మంది విద్యార్థినులు విషజ్వరాల బారినపడి వారం రోజులుగా చికిత్స పొందతున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 200 మంది విద్యార్థినులకు విషజ్వరాలుకొత్తకోట గురుకులంలో ఘటనఆలస్యంగా వెలుగులోకిబీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనకొత్తకోట, వనపర్తి జిల్లా కొత్తకోట బాలికల గురుకుల పాఠశాలలో 200 మంది విద్యార్థినులు విషజ్వరాల బారినపడి వారం రోజులుగా చికిత్స పొందతున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికల గురుకుల పాఠశాలలో 600 మందికి పైగా విద్యార్థినులు ఉండగా అందులో 200 మందికి వారం రోజుల కిందట జ్వరాలు వచ్చినట్టు తెలిసింది. ఇద్దరికి టైఫాయిడ్ కాగా అందరికీ వైరల్ ఫివర్ ఉందని, వంద మంది విద్యార్థినులు ఇండ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. బీఆర్ఎస్ నాయకులు.. మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, అయ్యన్న గురుకులానికి చేరుకొని పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా 200 మంది విష జ్వరాలకు గురైతే గుట్టు చప్పుడు కాకుండా చికిత్స చేయిస్తూ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులకు ఏమైనా జరిగితే ప్రిన్సిపాల్‌తోపాటు సిబ్బందే బాధ్యత వహించాలని హెచ్చరించారు. గురుకుల ప్రిన్సిపాల్ మాధవిని వివరణ కోరగా విషజ్వరాలు 60 మందికి మాత్రమే వచ్చాయని చెప్పారు.

# సమక్క సారక్క వర్సిటీకి మాస్టర్ ప్లాన్ సమక్క సారక్క

### సమక్క సారక్క వర్సిటీకి మాస్టర్ ప్లాన్
### సీపీడబ్ల్యూడీతో టోపోగ్రఫిక్ సర్వే
### గిరిజన వర్సిటీ వీసీ వెల్లడి

సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ(గిరిజన యూనివర్సిటీ) అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు వర్సిటీ మొదటి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ వైఎల్ శ్రీనివాస్ తెలిపారు. సమక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ(గిరిజన యూనివర్సిటీ) అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు వర్సిటీ మొదటి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ వైఎల్ శ్రీనివాస్ తెలిపారు. వర్సిటీ నిర్మాణానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తొలి వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. జీరో వేస్ట్, సెల్ఫ్ సస్టేనింగ్ గ్రీన్ క్యాంపస్‌గా కొత్త క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నామని, పూర్తి పర్యావరణహితంగా క్యాంపస్‌ను అభివృద్ధిచేస్తామని చెప్పారు. వర్సిటీకి కేటాయించిన 50 ఎకరాల అటవీ స్థలానికి బయోఫెన్సింగ్, 287 ఎకరాల స్థలానికి ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో టోపోగ్రఫిక్ సర్వేను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం వర్సిటీ తా త్కాలిక క్యాంపస్‌లో నడుస్తున్నదని, రెండు విడతల్లో (ఫేజ్‌ల్లో) కొత్త క్యాంపస్ నిర్మాణం జరుగుతున్నదని పేర్కొన్నారు. త్వరలోనే ప్రధాని మోదీ చేతులు మీదుగా శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అక్టోబర్‌లో నిర్మాణాలు ప్రారంభమయ్యే అవకాశమున్నదని వెల్లడించారు.




**కొత్తగా ఆరు కోర్సులు..**

2023లో వర్సిటీని ఏర్పాటు చేయగా, ప్రస్తుతం రెండు కొత్త కోర్సులు నిర్వహిస్తున్నామని, మరో 6 కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరంలో అందుబాటులోకి రానున్నాయని, ఇవన్నీ జాబ్ ఓరియంటెడ్ కోర్సులేనని పేర్కొన్నారు. బీఈ(ఇంజినీరింగ్), ఎంఏ ఎడ్యుకేషన్, ఎమ్మెస్సీ అప్లయిడ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ మెడ్‌టెక్, ఎంఏ డెవలప్‌మెంటల్ స్టడీస్ (ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్స్, పొలిటికల్‌సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, గణితం, స్టాటిస్టిక్స్), ఎంఏ డిజిటల్ హ్యూమానిటీస్ అండ్ లిబరల్ ఆర్ట్స్, ఎంబీఏ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వంటి కోర్సులను వర్సిటీలో ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. కోర్సుల డిజైన్ సహా వాటి నిర్వహణకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఐఐటీహెచ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఐఐసీటీ, ఆస్కీ, ఎన్ఐటీ వరంగల్, ఐఎస్‌బీ వంటి సంస్థల సహకారాన్ని కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు

# జువైనల్ బోర్డు పరీక్ష కోసం నిరీక్షణ జువైనల్ జస్టిస్ బోర్డు,

### 8న ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ
### స్పష్టత ఇవ్వని శిశు సంక్షేమ శాఖ
### ఎదురుచూస్తున్న అభ్యర్థులు

డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ బోర్డుల్లో చైర్‌పర్సన్, నలుగురి చొప్పున సభ్యుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం పరీక్ష నిర్వహణపై మాత్రం స్పష్టత ఇవ్వడంలేదు. జువైనల్ జస్టిస్ బోర్డు, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ బోర్డుల్లో చైర్‌పర్సన్, నలుగురి చొప్పున సభ్యుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం పరీక్ష నిర్వహణపై మాత్రం స్పష్టత ఇవ్వడంలేదు. గడువు ముగిసి 20 రోజులు దాటినా అధికారవర్గాల నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. వచ్చే నెలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండటంతో పరీక్ష ఆలస్యమవుతుందేమోనని మథనపడుతున్నారు.


**జూలై 22న నోటిఫికేషన్**

రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని జువైనల్, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ బోర్డుల్లో చైర్‌పర్సన్, సభ్యుల నియామకానికి మహిళా శిశు సంక్షేమ శాఖ 22 జూలై 2025న నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో బోర్డులో మహిళ, పిల్లల నిపుణుడు ఒక్కొక్కరీ చొప్పున తప్పక ఉండాలని నిర్దేశించింది. ఆగస్టు 8లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. 35 ఏండ్లకు పైబడి 65 ఏండ్లలోపు వయస్సు కలిగి చైల్డ్ సైకాలజీ, లా, సోషల్‌వర్క్, సోషియాలజీ, హ్యూమన్ హెల్త్, హ్యూమన్ ఎడ్యుకేషన్, హ్యూమన్ డెవలప్‌మెంట్‌లేదాస్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ చేసిన వారు అర్హులని పేర్కొన్నది. పిల్లలు, మహిళా సంక్షేమ, సామాజిక సేవలోఏడేండ్లుపనిచేయాల్సి ఉంటుందని నిర్దేశించింది. అభ్యర్థులు స్వయంగా ఎంపిక చేసుకున్న స్థానానికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. 33 జిల్లాల్లోని 66 బోర్డుల( జేజేబీ, డీసీబీలు 33 చొప్పున)కు సుమారు 2 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి రాత పరీక్ష నిర్వహించి, అందులో అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేస్తారు. వీరు మూడేండ్లపాటు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

**అయోమయంలో అభ్యర్థులు**

దరఖాస్తు గడువు ముగిసి ఇప్పటికే 20 రోజులు దాటింది. రెండువేలకు పైగా అభ్యర్థులు పరీక్ష కోసం ఎదురుచూస్తున్నారు. నోటిఫికేషన్‌లోనూ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. దీంతో రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఎప్పుడు పెడతారో తెలియక అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. సంబంధిత బోర్డు అధికారులకు ఫోన్ చేసిన సరైన సమాధానం చెప్పడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ పరీక్షల నిర్వహణపై క్లారిటీ ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నారు

## పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ జలదోపిడీ.. చెన్నైకి తాగునీటి పేరిట బేసిన్ అవతలికి మళ్లింపు



పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా విస్తరించడమే కాకుండా, కృష్ణా జలాలను ఏటా భారీగా బేసిన్ అవతలికి మళ్లిస్తున్నదని తెలంగాణ సర్కారు ఆరోపించింది. ఇష్టారాజ్యంగా అనుమతిలేని ప్రాజెక్టులుబ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ సర్కారు వాదన పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా విస్తరించడమే కాకుండా, కృష్ణా జలాలను ఏటా భారీగా బేసిన్ అవతలికి మళ్లిస్తున్నదని తెలంగాణ సర్కారు ఆరోపించింది. అంతేకాకుండా తెలంగాణ ఆయకట్టును కుట్రపూరితంగా తగ్గించి, ఏపీ ఆయకట్టును మాత్రం పెంచుకున్నదని తెలిపింది. ఈ మేరకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ తరఫున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ నివేదించారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన సెక్షన్ 3 మార్గదర్శకాల మేరకు రెండు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పునఃపంపిణీకి సంబంధించి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ చేపట్టిన విచారణ ఢిల్లీలో గురువారం పునఃప్రారంభమైంది. ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్‌మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర ఎదుట తెలంగాణ రాష్ట్రం తన తుది వాదనలను కొనసాగించింది. నాగార్జునసాగర్ కుడి కాలువ, ఎడమ కాలువ పరిధిలోని ప్రాంతాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తూ చేసిన మార్పులను, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సిస్టం మళ్లింపు సామర్థ్యాన్ని ఏపీ అక్రమంగా పెంచుకున్న విధానం తదితర అంశాలను వైద్యనాథన్ ప్రధానంగా ప్రస్తావించారు. వాస్తవంగా సాగర్ కుడి కాలువ కింద ఆయకట్టు 9.7 లక్షల ఎకరాలు మాత్రమేనని, కానీ ఏపీ దానిని అక్రమంగా 11.74 లక్షల ఎకరాలకు పెంచిందని తెలిపారు. ఇక ఎడమ కాలువ కింద తెలంగాణ ఆయకట్టును 6.6 లక్షల ఎకరాల నుంచి 6.02 లక్షలకు తగ్గించిందని, 1.2 లక్షల ఎకరాలకు రబీకి తడిని ఇవ్వడాన్ని ఉమ్మడి ఏపీ తొలగించిందని, తరలిస్తున్నదని, తద్వారా బేసిన్‌లోని తెలంగాణ ప్రాంతాలకు నీరులేకుండా పోతున్నదని వెల్లడించారు. ఏపీ పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 11లోని సెక్షన్ 10లోని ప్రాజెక్టులు మిగులు నీటి ఆధారిత కేటాయింపు ప్రాజెక్టులని, ఏపీ తప్పుడు వాదనలు వినిపిస్తున్నదని తెలిపారు. నీటి కేటాయింపులు చేసే అధికారం పునర్విభజన చట్టానికి లేదని, షెడ్యూల్ 11 అనేది రివర్ బోర్డులకు సంబంధించి మార్గదర్శకాలు మాత్రమేనని తెలిపారు. నేడు కూడా విచారణ కొనసాగనుంది

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..











రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

# ఇది మోదీ యుద్ధం.. భారత్ అలా చేస్తే రేపటి నుంచే 25 శాతం సుంకాలు



అమెరికా మిత్రదేశం అంటూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణం చూపి న్యూఢిల్లీపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. మిత్రదేశం అంటూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణం చూపి న్యూఢిల్లీపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణం అని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో విమర్శించారు. దీన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణించారు. ఇదే సమయంలో అమెరికా సుంకాల నుంచి భారత్ తప్పించుకోవాలంటే రష్యా నుంచి చమురును కొనుగోలు చేయడం వెంటనే ఆపేయాలని భారత్‌కు సూచించారు.భారత్‌పై అమెరికా విధించిన 50శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ టెలివిజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. 'రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే ప్రధాన కారణం. రష్యా నుంచి రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే యుద్ధంలో పుతిన్ దూకుడుకు ఆజ్యం పోసినట్లైంది. భారత్ ఆ పని చేయకపోతే యుద్ధం ఇంత కాలం కొనసాగి ఉండేది కాదు. ఇది ముమ్మాటికీ మోదీ యుద్ధమే. అయినా భారత్ తీరు చాలా విచిత్రంగా ఉంది. రష్యా విషయంలో మోదీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదారులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి చర్యలకు భారత్ కూడా సహకరించాలి. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ వెంటనే ఆపేయాలి. భారత్ ఆ దిశగా చర్యలు ప్రారంభిస్తే తర్వాతి రోజు నుంచే 25శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి' అని పీటర్ నవారో వ్యాఖ్యానించారు

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు





స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో %ఖీూూఖుస్త్ర% వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది.ఎవరికి వర్తిస్తుంది?ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.పాసు ఎలా కొనాలి?వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన తర్వాత మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా..





భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (%దీూచీూ%) వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది.ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లోతనఉనికినిబలోపేతం చేసు కునేందుకుప్రయత్నం చేస్తున్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్ల ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు

# కొత్త డిజైన్లతో పాత బంగారాన్ని మారుస్తున్నారు..! ఇప్పుడు ఇదే ట్రెండ్..!



బంగారం ధర రూ.లక్ష మార్క్‌ను చేరింది. దాంతో బంగారం కొనుగోలుదారులు తమ రూట్‌ను మార్చుకున్నారు. ప్రస్తుతం పాత ఆభరణాలను మార్చుకుంటూ కొత్త నగలను కొనేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్రెండ్ మరింత బలపడింది.బంగారం ధర రూ.లక్ష మార్క్‌ను చేరింది. దాంతో బంగారం కొనుగోలుదారులు తమ రూట్‌ను మార్చుకున్నారు. ప్రస్తుతం పాత ఆభరణాలను మార్చుకుంటూ కొత్త నగలను కొనేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్రెండ్ మరింత బలపడింది. ప్రస్తుతం తమ వినియోగదారుల్లో 25శాతం మంది పాత ఆభరణాలను మార్చుకునేందుకు పోటీపడుతున్నారని, గతంలో ఈ సంఖ్య తక్కువగా ఉండేదని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ రాజేష్ రోక్డే పేర్కొన్నారు. ఇంద్రియా ఆభరణాల బ్రాండ్ సీఈవో సందీప్ కోహ్లీ మాట్లాడుతూ పాత బంగారం మార్పిడి కార్యక్రమం తమ వ్యాపారాన్ని పెంచబోతుందన్నారు. వినియోగదారులు పాత ఆభరణాలను విలువైన ఆస్తిగా భావించి.. వాటిని కొత్త డిజైన్లతో మార్చుకుంటున్నారన్నారు. పాత బంగారం మార్పిడి ప్రోగ్రామ్ వినియోగదారులు కొత్త ఆభరణాలు కొనుగోలు చేసేందుకు సహాయపడుతుందన్నారు.పాత నగలు ఇచ్చి వినియోగదారులు కొత్త డిజైన్ నగలకు పూర్తిస్థాయి ధర చెల్లించకుండానే తీసుకోవచ్చన్నారు. వినియోగదారులకు కొత్త ఆభరణాలు తీసుకున్నామన్న సంతోషం ఉంటుందని సందీప్ కోహ్లీ పేర్కొన్నారు. బంగారం హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయడంతో.. వినియోగదారులు తమ బంగారాన్ని విక్రయిస్తున్న సమయంలో విలువైన ఆస్తిగా భావిస్తున్నారని తెలిపారు. వినియోగదారులు అభిరుచి, సందర్భానుసారంగా కొత్త బంగారం ఆభరణాలను పాతవాటితో రిప్లేస్ చేస్తున్నారని రాజేష్ రోక్డే తెలిపారు. అయితే, ఈ సందర్భంలో అందరూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ బంగారానికి హాల్ మార్క్ ఉందో లేదో నిర్ధారించుకోవాలన్నారు. నగల మార్పిడి, తయారీ ఖర్చులపై దృష్టి సారించాలన్నారు. పాత బంగారం మార్పిడి ఆఫర్స్‌ను పరిశీలించే సమయంలో జ్యువెల్లర్స్ 22 క్యారెట్స్ కంటే తక్కువ బంగారం ఉన్న ఆభరణాలపై కొంత డిడక్షన్ చేస్తారన్నారు. కొన్ని సందర్భాల్లో 22 క్యారెట్‌పై పూత వేసిన పాత ఆభరణాల్లో 22 క్యారెట్ కన్నా తక్కువ కరాటేజ్ ఉన్నప్పటికీ, దాన్ని గుర్తించడం కష్టమన్నారు. పాత బంగారం మార్పిడి ఆఫర్లను ఎంచుకునే ముందు వినియోగదారులు ఈ డిడక్షన్లను అర్థం చేసుకోవాలని సూచించారు

# 11వేల యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ వేటు..! చైనా, రష్యావే ఎక్కువ..!




పెద్ద ఎత్తున యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ చర్యలు చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 11వేల యూట్యూబ్ చానల్స్‌ను తొలగించినట్లు టెక్ కంపెనీ ప్రకటించింది. ఇందులో చైనా, రష్యాకు చెందిన చానల్స్ అత్యధికంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది. పెద్ద ఎత్తున యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ చర్యలు చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 11వేల యూట్యూబ్ చానల్స్‌ను తొలగించినట్లు టెక్ కంపెనీ ప్రకటించింది. ఇందులో చైనా, రష్యాకు చెందిన చానల్స్ అత్యధికంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది. చైనాకు చెందిన 7,700 ఛానెల్స్ ఉన్నాయని తెలిపింది. ఇంగ్లిష్, చైనీస్‌లో ప్రసారం చేసేవి ఉన్నాయని పేర్కొంది. అసత్య ప్రచారం, అపోహలు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో వాటిని బ్లాక్ చేసినట్లు చెప్పింది. భారత్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీకి అనుకూలంగా ప్రచారాలు నిర్వహిస్తూ.. అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసించే విధంగా కంటెంట్‌ను పోస్ట్ చేస్తున్నట్లు గూగుల్ తెలిపింది. రష్యా చెందిన 2వేలకుపైగా యూట్యూబ్ చానల్స్‌పై వేటు వేసినట్లు పేర్కొంది.ఆయా చానల్స్ నాటో, ఉక్రెయిన్‌పై విమర్శలుచేస్తూ రష్యాకు అనుకూలంగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లుగా గూగుల్ గుర్తించింది. రష్యాలోని కొన్ని సంస్థలతో ఈ చానల్స్‌కు సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. వీటితో పాటు ఇజ్రాయెల్, తుర్కియే, ఇరాన్, ఘనా, అజర్‌బైజాన్, రొమేనియా దేశాలకు చెందిన యూట్యూబ్ చానల్స్ మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే, నిరాధార, కల్పిత కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నాయని..రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నాయని గూగుల్ తెలిపింది. ఇదిలా ఉండగా.. గూగుల్ ఈ ఏడాది తొలి త్రైమాసికంలో ఇదే తరహా కారణాలతో దాదాపు 23వేల అకౌంట్స్‌ను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నది

# ఇంత బాధ్యతారాహిత్యమా.. జీఎస్టీ అధికారి తీరుపై హైకోర్టు ఆగ్రహం




వ్యాపారి చిరునామా మార్చుకుని ఐటీ రిటర్నులు దాఖలు చేస్తే, పాత అడ్రస్ ప్రకారం పన్ను చెల్లించడం లేదని ఎలా చెప్తారంటూ జీఎస్టీ వర్గాలను రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించింది. వ్యాపారి చిరునామా మార్చుకుని ఐటీ రిటర్నులు దాఖలు చేస్తే, పాత అడ్రస్ ప్రకారం పన్ను చెల్లించడం లేదని ఎలా చెప్తారంటూ జీఎస్టీ వర్గాలను రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించింది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీ అక్షయ ఆయిల్ రిఫైనర్ పార్టనర్‌గా ఉన్న తాను అడ్రస్ మార్పు చేసినప్పటికీ పాత అడ్రస్‌కు పన్నులు చెల్లించట్లేదని నోటీసు ఇచ్చారంటూ వ్యాపారి ఎం సుబ్బయ్య హైకోర్టును ఆశ్రయించారు.జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దుతోపాటు రూ.3 కోట్ల బకాయిలను రాబట్టేందుకు బ్యాంకు ఖాతాను సీజ్ చేశారన్నారు. ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్లతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. సోమాజిగూడ సరిల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వ్యక్తిగతంగా హాజరై అధికారుల పొరపాటు వల్ల జరిగిందంటూ క్షమాపణలు చెప్పారు. దీంతో బాధ్యుడైన అధికారిపై చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పింది. పిటిషనర్‌కు ఇచ్చిన నోటీసులను రద్దు చేసింది.

# రాష్ట్రంలో టోహెూ కోకి హబ్ జపాన్‌కు చెందిన టోహెూ కోకి సెయిసాకుషో సంస్థ..




రూ.8 కోట్ల వ్యయంతో భారత్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ హబ్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి గురువారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో టోహెూ కోకి సెయిసాకుషో, టీ-వర్క్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో టోహెూ కోకి హబ్‌జపాన్‌కు చెందిన టోహెూ కోకి సెయిసాకుషో సంస్థ.. రూ.8 కోట్ల వ్యయంతో భారత్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ హబ్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి గురువారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో టోహెూ కోకి సెయిసాకుషో, టీ-వర్క్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జపాన్ సెమీకండక్టర్ సాంకేతిక పరిజ్ఞానానికి తెలంగాణ ముఖద్వారంగా అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు.కీలకమైన కెమికల్, మెకానికల్ పాలిషింగ్ టెక్నాలజీని స్థానికంగా అందుబాటులోకి తెచ్చేందుకు టోహెూ కోకి ముం దుకు రావడం, దేశంలోనే అతిపెద్ద ఫోటో టైపింగ్ కేంద్రం టీ-వర్క్స్‌ను భాగస్వామిగా ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. జపనీస్ పరిశ్రమలు, అంకుర సంస్థలు, పరిశోధకుల కోసం టీ వర్క్స్ లో ప్రత్యేకంగా ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ప్రస్తుతం దేశంలో సీఎంపీ ప్యాడ్లను ఉత్పత్తి చేసే పరిశ్రమలు లేకపోవడం వల్ల ఏటా రూ.100 కోట్ల విలువైన దిగుమతులు చేసుకుంటున్నారు

# పడకేసిన పారిశ్రామికోత్పత్తి పారిశ్రామిక రంగం



మళ్లీ పడకేసింది. జూలైలో 3.5 శాతం వృద్ధిని మాత్రమే కనబరిచింది. క్రితం ఏడాది 5 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది. కానీ, గడిచిన 4 నెలల్లో ఇదే గరిష్ఠం. తయారీ రంగం ఆశించిన స్థాయిలో 5.4 శాతం వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కారణమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. న్యూఢిల్లీ, ఆగస్టు 28 : పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. జూలైలో 3.5 శాతం వృద్ధిని మాత్రమే కనబరిచింది. క్రితం ఏడాది 5 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది. కానీ, గడిచిన 4 నెలల్లో ఇదే గరిష్ఠం. తయారీ రంగం ఆశించిన స్థాయిలో 5.4 శాతం వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కారణమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.కానీ, మిగతా రంగాలు పడకేశాయి. ముఖ్యంగా గనులు మైనస్ 7.2 శాతానికి పడిపోయింది. విద్యుత్ రంగం కేవలం 0.6 శాతం వృద్ధిని కనబరుచగా, క్రితం ఏడాది ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉన్నది. మొత్తంమీద ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు పారిశ్రామిక రంగం 2.3 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేసుకున్నది

# 10 లక్షల కోట్ల సంపద ఆవిరి.. టారిఫ్‌ల దెబ్బకు కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రతీకార సుంకాల విధింపు అమలులోకి రావడంతో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. వరుసగా రెండోరోజు గురువారం ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 705.97 పాయింట్లు కోల్పోయి 80,080.57 వద్ద ముగిసింది. వరుసగా రెండు రోజుల్లో నష్టపోయిన మదుపరులున్యూఢిల్లీ, ఆగస్టు 28 : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రతీకార సుంకాల విధింపు అమలులోకి రావడంతో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. వరుసగా రెండోరోజు గురువారం ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 705.97 పాయింట్లు కోల్పోయి 80,080.57 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ శాతం తగ్గి టాప్‌లూజర్‌గా నిలిచింది.దీంతోపాటు ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌యూఎల్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, కోటక్ బ్యాంక్, టాటా మోటర్స్, , రియల్టీ 1.47 శాతం, యుటిలిటీ 1.26 శాతం చొప్పున పతనం చెందాయి.

## బిగ్‌బాస్ 9 షురూ..

## ఈసారి రెండు ఇళ్లు, బిగ్‌బాసే మారుతున్నాడు!




బుల్లితెర ప్రేక్షకుల ఎదురుచూపులకు శుభం కార్డు పడనుంది. తెలుగు బిగ్‌బాస్ 9 షోకి రంగం సిద్ధమైంది. వచ్చేవారమే బిగ్‌బాస్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తాజాగా ప్రోమో రిలీజైంది. సెప్టెంబర్ 7న బిగ్‌బాస్ 9 ప్రారంభం కాబోతుందని ప్రకటించింది. ఈసారి కూడా కింగ్ నాగార్జునే ఈ రియాలిటీ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. 9వ సీజన్ కావడంతో ప్రోమోలో నవగ్రహాలను చూపించారు. అలాగే ఈసారి రెండు హౌస్‌లు ఉంటాయన్నారు. ఒకటి సెలబ్రిటీల కోసం.. మరొకటి కామన్ మ్యాన్ కోసం అని తెలుస్తోంది. అలాగే బిగ్‌బాస్‌నే మారుస్తున్నట్లు చెప్పాడు నాగ్. అంటే బిగ్‌బాస్ వాయిస్ మారొచ్చని తెలుస్తోంది.

**అగ్నిపరీక్ష**

ఇప్పటికే కామన్ మ్యాన్ కోసం సెలక్షన్ జరుగుతోంది. హాట్‌స్టార్‌లో అగ్నిపరీక్ష అనే షో నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు 15 మంది సెలక్టయ్యారు. వారికి రకరకాల గేమ్స్ పెడుతున్నారు. నచ్చినవారికి ఓట్లేసుకోమని ఆప్షన్ కూడా ఇచ్చారు. ఓట్లు ఎక్కువ వచ్చిన ఒకరిద్దరు కంటెస్టెంట్లను హౌస్‌లోకి పంపించవచ్చని తెలుస్తోంది. అలాగే అగ్నిపరీక్ష షో జడ్జిలైన బిందు మాధవి, నవదీప్, అభిజిత్.. ఇద్దరు, ముగ్గురు కంటెస్టెంట్లను సెలక్ట్ చేసి డైరెక్ట్‌గా పంపించవచ్చని భోగట్టా! మరి హౌస్‌లోకి ఎవరెవరు వెళ్తారో తెలియాలంటే వచ్చేవారం దాకా ఆగాల్సిందే!

## బాలకృష్ణ అఖండ 2 వాయిదా..

## ఓజీతో పోటీ ఉండకూడదనేనా?



టాలీవుడ్ సినీ జనాలతోపాటు వరల్డ్‌వైడ్‌గా తెలుగు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో విడుదలై బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అఖండకు సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే రోజులు లెక్కపెట్టుకుంటున్న అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఒకటి షేర్ చేశారు మేకర్స్. అఖండ 2 అనుకున్న సమయానికి రావడం లేదు. అవును మీరు చదివింది.. విన్నది నిజమే. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ సెప్టెంబర్ 25న విడుదలవుతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో పోటీ ఉండొద్దనే బోయపాటి టీం ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటుందని నెట్టింట చర్చ నడుస్తుండగా.. దీనిపై అధికారికంగా మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మూవీ ప్రకటించినప్పటి నుంచి ఇండియన్ సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుగా నిలుస్తోంది అఖండ 2. విడుదలైన అన్ని భాషల్లో టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం మరింత సమయం కావాల్సి ఉంది. రీరికార్డింగ్, వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం టీం నిరంతరం అవిశ్రాంతంగా శ్రమిస్తోంది. ఫస్ట్ పార్టును మించిన సక్సెస్ అందుకునేలా సినిమాను రెడీ చేసేందుకు విడుదల తేదీని మారుస్తున్నాం. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ప్రేక్షకుల ఎదురుచూపులకు సరిపడే వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నామని సుదీర్ఘ సందేశాన్ని మూవీ లవర్స్, అభిమానులతో షేర్ చేసుకున్నారు మేకర్స్. అఖండ 2 రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## గొడవ చేయాలనుకోవట్లేదు.. కానీ, అందుకే తెలుగు సినిమాలు చేయట్లేదు



ఆనంద్ మూవీతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమైంది కమలినీ ముఖర్జీ. స్టైల్, గోదావరి, గమ్యం, గోపి గోపిక గోదావరి.. ఇలా పలు సినిమాల్లో కథానాయికగా నటించింది. చివరగా తెలుగులో గోవిందుడు అందరివాడేలే సినిమాలో కనిపించింది. ఆ తర్వాత రెండు పరభాషా చిత్రాలు చేసిన ఆమె 2016 నుంచి ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైంది. తాజాగా తను ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగులో నేను అన్ని రకాల ఎమోషన్స్ ఉండే అమ్మాయిగా నటించాను. చాలా సినిమాల్లో నేను అమ్మానాన్న లేని అనాథగానే కనిపించాను. బలమైన స్త్రీ పాత్రలు చేశాను. అదే సమయంలో చాలా సున్నితమైన అమ్మాయిగానూ కనిపించాను. కానీ, రానురాను అలాంటి బలమైన క్యారెక్టర్లు నాకు టాలీవుడ్‌లో రాలేదు. గోవిందుడు అందరివాడేలే సినిమాలో నాకు సరైన ప్రాముఖ్యత లేదనిపించింది. మూవీ పూర్తయ్యాక నేను పోషించిన పాత్ర చూసుకుని నాకే ఇబ్బందిగా అనిపించింది. బాధపడ్డాను కూడా! దానికోసం నేను గొడవపడాలని, రచ్చ చేయాలని అనుకోలేదు. అందుకే.. గోవిందుడు అందరివాడేలే తర్వాత తెలుగు సినిమాలు చేయకూడదని నిర్ణయించుకుని టాలీవుడ్‌కు దూరంగా ఉన్నాను. అలా అని నాకు ఎవరిపైనా కోపం లేదు. సినిమాలో చాలా జరుగుతుంటాయి. దర్శకుడు ఓ సీన్ చేయమంటారు. తీరా అది అవసరం లేదనో, బాగోలేదనో దాన్ని ఎడిటింగ్‌లో తీసేస్తుంటారు. ఆ విషయాన్ని మాకు చెప్పరు. ఒక మాటైనా చెప్పకుండా మన సీన్, డైలాగులు తీసేస్తే బాధనిపిస్తుంది. దాన్ని నేను లైట్ తీసుకోలేను. బాధగా అనిపించడంతో తెలుగు సినిమా నుంచి తప్పుకుని ఇతర భాషల్లో చేశాను. మలయాళ మూవీ పులి మురుగన్(2016) తర్వాత నాకు పెళ్లయింది. అందుకే సినిమాలకు దూరంగా ఉన్నాను. చిన్నప్పుడు చదువుకే కేటాయించాను. పెద్దయ్యాక సినిమాలు చేశాను. ఇప్పుడు భార్యగా కుటుంబాన్ని చూసుకోవాలనుకున్నాను అని కమలినీ ముఖర్జీ చెప్పుకొచ్చింది.



## 'గోలీసోడా' డైరెక్టర్‌తో రాజ్ తరుణ్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

'గోలీసోడా', గోలీసోడా-2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంఛైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన 'గాడ్స్ అండ్ సోల్జర్'గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్విట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ " గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు' అన్నారు. రాజతరుణ్, సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ సంగీతం అందిసున్నాడు.



## ఇదేదో విచిత్రంగా ఉందిగా..

## ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో

ప్రభాస్ స్పీడ్ చూస్తుంటే మెంటలెక్కుతుంది.. 'సలార్', 'కల్కి' విజయాలతో ఊపు మీద ఉన్న రెబల్ స్టార్ గ్యాప్ లేకుండా వరుస సినిమాలతో అభిమానులను ఆనందపరిచేస్తున్నారు. భారీ హిట్‌లతో మంచి ఉత్సాహం అందిపుచ్చుకున్న ప్రభాస్ తన కెరీర్‌లో మరింత దూసుకుపోతున్నాడు. 'సలార్' విజయం, ఆ తర్వాత 'కల్కి 2898 ఏ.డి.' లాంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ ప్రభాస్ ఖాతాలో చేరడంతో అభిమానుల ఆనందానికి కూడా అవధులు లేకుండా పోయాయి. కల్కి సినిమా రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీలో సంచలనంగా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్ 'రాజా సాబ్' అనే సినిమా కోసం షూటింగ్ చేస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జనవరి 9న విడుదల చేయనున్నట్టు సమాచారం. రాజా సాబ్ తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమాలో నటించనున్నాడు. ఇప్పటికే టైటిల్ ఫిక్స్ కాగా, ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాపై ఇప్పుడో ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారని టాక్. స్పిరిట్ కథలో హీరో తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్టు సమాచారం. యానిమల్ సినిమాలో అనిల్ కపూర్ రణబీర్ తండ్రిగా ఎలా ఆకట్టుకున్నాడో గుర్తుండే ఉంటుంది. అలాగే స్పిరిట్‌లోనూ ఆ స్థాయిలో ఒక పవర్‌ఫుల్ ఫాదర్ రోల్ ఉండబోతుందని, ఆ పాత్ర కోసం చిరంజీవిని సంప్రదిస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ. సందీప్ రెడ్డి వంగ ..చిరంజీవిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నారట. మెగాస్టార్ ఒప్పుకుంటే ఇది టాలీవుడ్‌లోని మరో భారీ కలయికగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తపై ఎలాంటి అధికారిక ప్రకటన అయితే లేదు. కానీ చిరు %-% ప్రభాస్ లాంటి ఇద్దరు స్టార్‌లను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది అభిమానుల కల. ఈ వార్త నిజమైతే, స్పిరిట్ సినిమాపై ఆసక్తి మరింత రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం చిరంజీవి .. విశ్వంభర, మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇందులో విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌కి రానుండగా, మన శంకర్ వరప్రసాద్ గారు సంక్రాంతికి రానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332